

# మనం

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం 18, జూలై 2025

4 పేజీలు




# స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో మరోసారి మెరిసిన తిరుపతి



### రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న మేయర్, కమిషనర్

కేంద్ర ప్రభుత్వం ఏటా ప్రతిష్టాత్మకంగా అందించే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుకు తిరుపతి నగరపాలక సంస్థ ఎంపికయ్యింది. గురువారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ లతో కలసి తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య లు అవార్డును అందుకున్నారు. మూడు లక్షల జనాభా కేటగిరీలో తిరుపతి నగర నగరపాలక సంస్థ సూపర్ స్వచ్ఛ లీగ్ ను కైవశం చేసుకుంది. పరిశుభ్రమైన పరిసరాల ద్వారా ఆరోగ్యకర సమాజం సాధించే లక్ష్యంతో ప్రధాని మోదీ రూపొందించిన స్వచ్ఛ భారత్ విప్లవం కొనసా గుతోంది. ఏటా స్వచ్ఛ సర్వేక్షణ్ పేరుతో అవార్డులను ప్రకటిస్తూ మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ అవార్డుకు ఎంపిక కావడం పట్ల మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్యతో పాటు పలువురు నగర ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. మేయర్, కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థలోని అధికారుల నుండి కింది స్థాయి సిబ్బంది, నగర ప్రజల తో పాటు ప్రజా ప్రతినిధుల సహకారంతోనే ఈ అవార్డు సాధించగలిగామని అన్నారు. ఇదే స్పూర్తితో భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించగలుగుతామని ధీమా వారు వ్యక్తం చేశారు.



న్యూఢిల్లీ లో జరిగిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి సంస్థ మంత్రి శ్రీ నారాయణ గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ సురేష్ కుమార్ గారు, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష గారు, కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ గారు

# మార్గదర్శిలను వెంటనే రిజిస్టర్ చేయాలి

### మార్గదర్శిలను వెంటనే రిజిస్టర్ చేయాలి

### ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలిలి

### స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర లో భాగంగా ప్రతి గ్రామం లో( ఈనెల 19వ తేదీన) 3 వ శనివారం కార్యక్రమాలు జరగాలి

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, జూలై 17: పి 4 క్రింద పేదలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శి లను గుర్తించి వెంటనే రిజిస్టర్ చేయించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో,%పీణాూ% లతో, మున్సిపల్ కమిషనర్లతో %్శా%-4 , స్వర్ణాంధ్ర %-%స్వచ్ఛాంధ్ర , సీజనల్ వ్యాధులు తదితర అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి పలు సూచనలను జారీ చేసారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీనస్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర లో భాగంగా 3 వ శనివారం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం అనే నినాదం తో కార్యక్రమాలు చేయాలనీ ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రతి గ్రామం లో, వార్డు లలో, మండల స్థాయి లో 3 వ శనివారంకార్యక్రమాలునిర్వహించాలని, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని తెలిపారు. మున్సిపల్ కమీషనర్లు అందుకు తగ్గ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఒక నెలపాటు నిర్వహించాలని డిపిఓను ఆదేశించారు. మండల స్థాయిలో 100 మొక్కలను నాటాలని సూచించారు. ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సమావేశంలో పాల్గొనే మహిళలకు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం పై అవగాహన పెంచాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ బాటిల్ ల వాడకంను తగ్గించినట్లయితే ప్లాస్టిక్ వినియోగంను అదుపు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా క్లాత్ బ్యాగులను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం %జూ%4 విధానం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల అభ్యున్నతికి శ్రీకారం చుట్టిందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి %జూ%4 విధానం పై వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామ సభలు, ఇంటింటికి సర్వే నిర్వహించి అర్హులను గుర్తించే కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. జిల్లాలో 65 వేల కుటుంబాలను %్శా%-4 కింద గుర్తించడం జరిగిందని, నెల 17, 18 తేదీల్లో సిబ్బందికిశిక్షణఇవ్వనున్నారు. జూలై 21వ తేదీ నుంచి ఆగస్టు వరకు రీ వెరిఫికేషన్ పూర్తి చేయాల్సి ఉంది. ఈ సారి నిజంగా అర్హత కలిగిన పేద కుటుంబాల్నే గుర్తించేలా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారుబంగారు కుటుంబాలకు సంబంధించి జూలై 21 నుండి ఆగస్టు 7వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి అసలైన అర్హులను గుర్తించాలని తెలిపారు. ఈ సర్వే ద్వారా అర్హులైన కుటుంబాలను జాబితాలో చేర్చే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. సర్వేలో ఇంటి నిర్మాణం, త్రాగునీటి అవసరం వంటి మౌలిక వసతులు అవసరమైన వారిని గుర్తించాలని తెలిపారు. రీవెరిఫికేషన్ పూర్తయ్యాక, తుది జాబితాఆధారంగామార్గదర్శుల్ని సంప్ర దించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమవు తోంది. జిల్లాకు చెందిన బడా పారిశ్రామిక వేత్తలు, ఎన్ ఆర్ ఐ లను సంప్రదించి బంగారు కుటుంబాలను ఆదుకోవాలని కోరనున్నారు. గుర్తించిన బంగారు కుటుంబాల్ని దత్తత తీసుకున్న మార్గదర్శులు ఆయా కుటుంబాలకు అవసరమైన విద్య, వైద్యం, మౌలిక వసతుల్ని సమకూర్చనున్నారు.జెడ్పి సిఈఓ, డ్వామా పీడీ, సిపిఓ, జిఎం డిఐసి, డిఆర్డిఏ పిడి తదితర నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు తమ పరిధిలో మండలాలలోని ఎంపీడీవోలు మరియు సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఖచ్చితమైన ఇంటింటి సర్వే నిర్వహించేందుకు సూచనలు చేయాలని తెలిపారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు అర్హులను గుర్తించడంలో బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ హాబిటేషన్స్ లో మరికొన్ని కుటుంబాలను ఈ కార్యక్రమం కింద నమోదు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.


**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి :**జిల్లాలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా పైప్ లైన్ లీకేజీ లు లేకుండా చూడాలని, నీటి కాలుష్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూడాలని, క్లోరిన్ , బ్లీచింగ్ స్ప్రే చేసి పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని సూచించారు. జిల్లా పంచాయతి అధికారి, డి.ఎం.హెచ్.ఓ, ఆర్.డబ్ల్యు ఎస్.ఈ , జిల్లా పరిషత్ సి.ఈ.ఓ లు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని, ఎటువంటి సంఘటన జరిగినా వీరే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. మండల స్థాయి అధికారులు, ఈ.ఓ.పి.ఆర్.డి లు, మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పాకాల లో దారుణం.. భార్య, ఇద్దరు కూతుళ్లను బావిలో తోసి చంపేసిన భర్త

### కుటుంబ కలహాలే.. భార్య కూతుళ్ళ చావుకు కారణం

### ఆత్మహత్యకు పాల్పడిన భర్త సైకో గిరి

### విషాదఛాయల్లో మద్దినాయునిపల్లి హరిజనవాడ





పాకాల :తిరుపతి జిల్లా, పాకాల మండలం, మద్దినాయునపల్లి హరిజనవాడలో భార్య, ఇద్దరు కూతుళ్లను పాడుబడిన బావిలో తోసి చంపేసి, భర్త గొంతు కోసుకుని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన దారుణం చోటుచేసుకుంది. 13 ఏళ్ల ముందు మద్ది నాయన పల్లి హరిజనవాడకు చెందిన టి. గిరి హేమలతను వివాహం చేసుకొని ఇద్దరు కుమార్తెలు జన్మించారు. గిరి తిరుపతిలో ఎలక్ట్రికల్ పనులు చేసుకుని కుమార్తెలను చదివించుకుంటూ దాంపత్య జీవితాన్ని సజావుగా సాగించారు. కానీ బుధవారం ఉదయంఏపీ39 హెచ్ ఎక్స్ 0873 ద్విచక్ర వాహనం లో స్వగ్రామమైన మద్ది నాయన పల్లి హరిజనవాడకు వచ్చారు. భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలతో గిరి గురువారం మధ్యాహ్నం మద్ది నాయనా పల్లి హరిజనవాడ వారి ఇంటి వద్ద స్కూటర్లో భార్య హేమలత(39), తనుశ్రీ (12), తేజశ్రీ (8) ఎక్కించుకొని పులిచర్ల వైపు వెళ్లి రోడ్డు వైపు తీసుకెళ్లి రోడ్డు ప్రక్కనే ఉన్న పాడుబడిన బావిలో గిరి భార్య ఇద్దరు కూతుర్లు బావిలో తోసి వేసి చంపేశాడు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆ సమయంలో వెళ్ళతుండగా బావి దగ్గర గిరిని చూడడంతో టి. గిరి తన దగ్గర ఉన్న కత్తితో గొంతు కోసుకొని బావిలో దూకేశాడు. గిరికి ఈత రావడంతో ఈత కొట్టుకుంటూ బావి మెట్ల దగ్గరకు వచ్చేసారు. గిరి భార్య కూతుర్లను బావిలో తోసి చంపేసినట్టు గ్రహించిన గ్రామస్తుడు ఫోన్ ద్వారా గ్రామస్తులకు సమాచారం ఇచ్చాడు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న గిరిని కాపాడేందుకు ఆటోలో వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. గిరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. గ్రామస్తులు బావి దగ్గరకు వచ్చే పరిశీలించగా భార్య హేమలత, చిన్న కుమార్తె తేజశ్రీ మృతదేహాలు బావిలోని నీటిపై తేలుతున్నాయి. వెంటనే గ్రామస్తులు పాకాల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాకాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ ప్రసాద్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బంది సహాయంతో బావిలోని తల్లి కూతుర్ల మృతదేహాలను వెలికి తీశారు. పంచనామా చేసి శవ పరీక్ష నిమిత్తం తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించారు. టి గిరి మానసిక పరిస్థితి కూడా సక్రంగా లేకపోవడంతో గత కొంతకాలంగా కుటుంబ సభ్యులతో గిరి సైకోలా వ్యవహరించేవాడని బంధువులు తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జిల్లాలోని అన్ని బ్రాంచ్ లైబ్రరీలలో వివిధ పోటీ పరీక్షల కొరకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి



### జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు 2025- 26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ఆమోదించిన సర్వసభ్య సమావేశం: జిల్లా జాయింట్ కలెక్టర్

చిత్తూరు జూలై 17:జిల్లాలోని అన్ని బ్రాంచ్ లైబ్రరీలలో వివిధ పోటీ పరీక్షల కొరకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలనిజిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్ ఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రంథాలయల్లో పోటీ పరీక్షలకు, చిన్నపిల్లలకు ఉపయోగపడే విధంగా పుస్తకాలుఅందుబాటులోఉంచుకోవాలని తెలిపారు, ప్రతి బ్రాంచ్ లైబ్రరీలలో పోటీ పరీక్షలు సంబంధించిన ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని ఆ గది నందు మంచి వెలుతురు, త్రాగునీరు, టాయిలెట్ సౌకర్యం ఉండే విధంగా ఉండాలని ఆదేశించారు, వచ్చే గురువారం జిల్లాలో పనిచేయుచున్న లైబ్రేరియన్ లతో ప్రత్యేక టెలి కాన్ఫరెన్స్ గాని, %గశీశీఎ% కన్ఫరెన్స్ గాని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, ప్రతి ఒక్క పాఠశాల విద్యార్థులు కచ్చితంగా గ్రంథాలయాలలో ఒక గంట ఉండే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని అందుకు డీఈఓ కు, మరియు ఎంఈఓ కు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు, గ్రంథాలయ సెస్సు నిధులు, దిన, వార పక్ష, మాస పత్రికల వివరాలు, వివిధ పోటీ పరీక్షలు సంబంధించిన పుస్తకాల వివరాలను ఆరా తీశారు, గ్రంథాలయాల అభివృద్ధికి సంబంధించి 2025-26 బడ్జెట్ ను ఆమోదించడం జరిగిందని తెలిపారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ కార్యాలయం నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి డి ఐ పి ఆర్ ఓ ఎన్. వేలాయుధం, అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఆజాద్ అహ్మద్ మెంబర్లుగా, డిపిఓ కార్యాలయం ప్రతినిధి, డీఈఓ కార్యాలయం ప్రతినిధి ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# కుప్పం ఎన్టీఆర్ స్టేడియంలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన కార్యక్రమం

### ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం



కుప్పం జూలై 17 మనం న్యూస్:కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి22 కోట్లతో స్టేడియం లో అభివృద్ధి పనులు గానుస్టేడియాన్ని అన్ని హంగులతో నిర్మిస్తామనికుప్పం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దరమే సీఎం లక్ష్యంఅని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారుఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ శాంతారాం,మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, టిడిపి నాయకులు సురేష్ బాబు, రాజ్ కుమార్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన యు.ఎస్.ఏ. ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి

తిరుపతి, జూలై 17 (మనం న్యూస్) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, తిరుపతి జిల్లా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఘనంగా సన్మానించిన యు.ఎస్.ఏ. ప్రెసిడెంట్, ప్రణీత్ సన్ రాయ్స్ ఎన్. మధుసూదన్ రెడ్డి, దామినేడు వార్డు నెంబర్ టిడిపి యువనేత రమేష్.



# ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసిన ఎస్.కె వెంకటరమణారెడ్డి

చౌడేపల్లి జూలై 17 మనం న్యూస్: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శ్రీ హరిహర హనుమదీశ్వర అయ్యప్ప సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.కె వెంకటరమణారెడ్డి కలిశారు మంగళగిరిలోని మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బారులోకలిసి పుంగనూరు నియోజకవర్గ పరిస్థితులను వివరించారు అదేవిధంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు అంతేకాకుండా నియోజకవర్గ పరిస్థితులపై నారా లోకేష్ ఆరా తీసినట్లు తెలిసింది ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘ మాజీ అధ్యక్షుడు యదు శేఖర్ నాయుడు రైతు అధికార ప్రతినిధి సోమల సురేష్ తంబళ్లపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొండ్రెడ్డి తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## వైసిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్దే తప్ప

# కూటమి పాలన చేసిన పనులు శూన్యం

3 లో



## 22 న,ఘనంగా ప్రపంచ మామిడి దినోత్సవం

**వందలాదిగా రైతులు తరలి రండి.**

**అతిథులుగా,చిరంజీవి చౌదరి, చిత్తూరు కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీ**

చిత్తూరు జులై 17 మనం న్యూస్: ఈనెల 22న చిత్తూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించు ప్రపంచ మామిడి దినోత్సవం జయప్రదం చేయాలని, మామిడి రైతు సంక్షేమ సంఘం, ఉమ్మడి జిల్లా కన్వీనర్ డాక్టర్ టి. జనార్దన్, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రామానాయుడు పేర్కొన్నారు. గురువారం తిరుపతి గంధమనేని శివయ్య భవన్లో, ప్రపంచ మామిడి దినోత్సవ కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సీజన్లో మామిడి రైతుల చేతికి అందిన పంట అమ్ముకోవడానికి పడ్డ అష్ట కష్టాలు అలివి కానివని, పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ?12 ధర సాధన కోసం, నెల రోజులుగా రైతు సంఘాలు, మామిడి రైతులు పోరాడాల్సి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా గుజ్జు ఫ్యాక్టరీ యజమానులు సిండికేట్ గా ఏర్పడి రైతులను తీవ్ర వేదనకు గురిజేసారని తెలిపారు. రాంపుల వద్ద మరి దారుణంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ప్రపంచ మామిడి దినోత్సవం పురస్కరించుకొని, భవిష్యత్తులో ఇలాంటి చేదు అనుభవాల్ని రైతాంగం చవి చూడక ఉండేలా పటిష్ట మైన విధానం అనుసరించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు.,, ఈ సభలో ఫుడ్ ప్రాసెసింగ్ అధికారి చిరంజీవి చౌదరి,, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,,, స్థానిక యంపి,, ఎంఎల్ఎ,, తదితరులు తోడ్పాటు ఇస్తున్నారని,, నేరుగా పాల్గొంటున్నారని తెలిపారు... సభకు ఉమ్మడి జిల్లా నుండి పెద్ద సంఖ్య లో మామిడి రైతులు పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు... ఈ కార్యక్రమం లో రైతు నాయకులు,, బెల్లం కొండ శ్రీనివాస్,, మునీశ్వర్ రెడ్డి,, గోవింద స్వామి,, రామ్మూర్తి నాయుడు,, చంద్ర,,చలపతి,, వినయ్,, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కారంచేడు అమర వీరులకు జోహార్లు

**అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం**




పీలేరు జూలై 17 మనం న్యూస్: ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం అన్నమయ్య జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, పీలేరు నియోజకవర్గ ఎం ఎస్ పి ఇన్చార్జి గండికోట వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కారంచేడు మృతవీరులకు నివాళులు అర్పించే కార్యక్రమానికి ప్రజాసంఘాల నాయకులు మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరిని కుమార్, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి పాలకుంట్ల శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి ముల్లంగి కృష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ ఎద్దుల మహేష్ యాదవ్ లు గురువారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కారంచేడు మృతవీరుల చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూకారంచేడు మృత వీరుల రుధిర క్షేత్రం విజయనగర్ కాలనీ,చీరాల.కారంచేడు లో 40 ఏళ్ళ క్రితం భూస్వామ్య వర్గాల ఆధిపత్యాన్ని ప్రశ్నించి , వాళ్ళ తో పోట్లాడి , పోరాడి మృతి చెందిన కారంచేడు మాదిగ పల్లే మృతవీరులు త్యాగాలు మరువలేనివని వారి ఆశయాలను కొనసాగించడం మన బాధ్యత అని కొనియాడారు. తిరగబడిన వారి తలలు నరికి ఎదిరించిన ఆడవారి పైన పైశాచికంగా అఘాయిత్యాలు చేసి రక్తపాతాన్ని సృష్టించారాన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈ పూరి వెంకటరమణ, కప్పరం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ఎస్ సి,ఎస్ టి కుటుంబాలకు దీపం గ్యాస్ కనెక్షన్లు మంజూరు



శాంతిపురం మండలం జూలై 17 మనం న్యూస్: గురువారం 30 సొన్నేగానిపల్లె గ్రామ పంచాయతీ ఎస్ సి కాలనీ నందు ఎంపిడివో ఎ పి ఆర్ కుమార్ దీపం ప్రతిపాదిత లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భముగా ఎంపిడివో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశముల మేరకు మండలమునందు అర్హులైన ఎస్ సి,ఎస్ టి కుటుంబాలకు దీపం గ్యాస్ కనెక్షన్లు అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రెండవ విడతగా 160 మంది లబ్ధిదారులకు స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా గ్రామసభలు నిర్వహించి గుర్తించడమైనదని. ఇంకనూ ఎవరైన అర్హులుగా వున్న లబ్ధిదారులు స్థానిక పంచాయతీ కార్యదర్శి వారి ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. శాచురేషన్ పద్ధతిలో ఈ పథకం అమలవుతున్నందున అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోవాలని ఎంపిడివో ఎ పి ఆర్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు పుష్పామంజునాథ్, భాస్కర్, నేత్రావతి,మునెప్ప, మధుకుమార్, పంచాయతీ కార్యదర్శి జయప్ప, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు ఆడి కృత్తిక ఆహ్వానం

**పత్రిక అందజేసిన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు**




కుప్పం జూలై 17 మనం న్యూస్: కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ కూసురు గ్రామం లో వెలసి ఉన్న పెరిపల్లం శ్రీ బాల సుబ్రహ్మణ్యస్వామి ఆడికృతిక జాతర 20 వ తేది ఆదివారం జరుగును. ఈ కార్యక్రమము నకు శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ విప్,కడ చైర్మన్ కంచెర్ల శ్రీకాంత్ గారిని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# తిరుమల శ్రీవారి సేవలో ప్రముఖులు



తిరుమల,జూలై 17,మనం న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమలశ్రీ వేంకటేశ్వరస్వామి వారిని గురువారం ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయం అనంతరం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు అందులో ప్రధానంగా టీడీపీ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి ఆర్కే రోజా, ఎమ్మెల్యే పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డి, సినీ నిర్మాత డి.వి.వి. దానయ్య,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ మార్కెటింగ్ డైరెక్టర్ వి.సతీష్ కుమార్ లు వేరు వేరుగా శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆలయంలోని రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టీటీడీ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## డెంగు వ్యాధిపై అవగాహన సదస్సు



బంగారు పాల్యం జూలై 18 మనం న్యూస్: బోడబండ్ల సచివాలయం. జడ్పీ హై స్కూల్. బంగారు బంగారుపాళ్యం మండలంలోనిడెంగీ వ్యాధిపై అవగాహన పురస్కరించుకొని జిల్లా మలేరియా అధికారి సూచన ప్రకారం డాక్టర్ లోహిత్ చెంగల్రాయన్ ఆధ్వర్యంలో తుంబ కుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది హైస్కూల్ విద్యార్థులకు కీటక జనిత వ్యాధులపై అవగాహన చేయడం జరిగింది . ఇందులో డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా ఫైలేరియా వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జడ్పీ హైస్కూల్ బోడబండ్ల శ్రీమతి నిర్మల మరియు టీచర్ల బృందం పాల్గొన్నారు అంతేకాకుండా శ్రీమతి శాంతి ఏఎన్ఎం హ్యాండ్ వాష్ గురించి డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ మనీ గారు లెప్రసీ గురించి ఎన్ వి బి డి సి పి సిబ్బంది సతీష్ కుమార్ నులిపురుగుల గురించి కుంకి పురుగుల గురించి అవగాహన చేశారు బోడు బండ్ల హెల్త్ వెల్నెస్ సెంటర్ నందు మ్మెలప్వా. శ్రీమతి హరిప్రియ పోషకాహార విలువలను గురించి వివరించారు చివరిగా దోమలు పుట్టకుండా కుట్టకుండా ఉండేందుకు అన్ని నివారణ చర్యను శ్రీ ఎం శరత్ కుమార్ దోమ యొక్క జీవిత చరిత్రను బోర్డులో రాసి విద్యార్థులకు జీవిత చక్రం గురించి వివరించారు ఫ్రైడే డ్రై డే ను పాటించడం వల్ల దోమల నుండి వచ్చే ప్రతి జ్వరాలను అరికట్టవచ్చని వివరించారు దోమలు లేని గ్రామంగా మారడానికి విద్యార్థులకు లార్వా దశను కనిపెట్టినటువంటి%ల% సూచనలను మరియు మెలుకువలను చివరిగా హెల్త్ అసిస్టెంట్ విఆర్ సతీష్ కుమార్ పిల్లలకు దోమ గురుంచి స్లొగన్స్ చెప్పి అవగాహన చేశారు ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు ఆశా వర్కర్లు పిల్లలు పాల్గొన్నారు

### వైసిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధే తప్ప

## కూటమి పాలన చేసిన పనులు శూన్యం







**విమర్శలు చేసిన మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్**

రామసముద్రం జులై 17,మనం న్యూస్: బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుకు చేస్తూ రామసముద్రం మండల విస్తృత స్థాయి సమావేశం మండలంలో గ్రామ స్థాయి నుంచి పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే ఎన్నికలలో మదనపల్లెలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. రామసముద్రం మండల కేంద్రంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశవరెడ్డి, వైసీపీ స్టేట్ జనరల్ సెక్రటరీ గెవన్న ఆధ్వర్యంలో రీకాల్ చంద్రబాబు..., బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుకు చేస్తూ మండల విస్తృత స్థాయి సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మండల వైసిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మండలంలో గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వంలో నాడు నేడు పేరుతో స్కూల్స్ అభివృద్ధి చేయడం జరిగిందని, కూటమి పాలనలో శూన్యం అన్నారు. బిటి రోడ్లు వేసిన ధాఖాలు లేవని విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదు కానీ సుపరిపాలన తొలి అడుగు అంటూ ప్రజలను వంచించడానికి మళ్ళీ మీ ఇంటి వద్దకు వస్తున్నారు, జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను ప్రజల ముందు వుంచడంలో వైసిపి నాయకులు, కార్యకర్తలదే ముఖ్య పాత్ర అని అన్నారు. కూటమి ప్రభుత్వం పాలన గాలికి వదిలేసిందని, ఇచ్చిన హామీలు విస్మరించి ఐదు కోట్ల మంది ప్రజలకు చేసిన మోసాన్ని ప్రజల ముందు వుంచాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లు కోసం వెళ్ళే కూటమి నాయకులను ప్రజలు చీకొట్టడానికి ఇది సరైన కార్యక్రమం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి ప్రజలను వెన్నుపోటు పొడిచారని విమర్శలు గుప్పించారు. మంచి ప్రభుత్వం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు గ్రహించే విధంగా ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి పర్యటన అంటేనే కూటమి ప్రభుత్వం భయపడి పోతుందని, ఆంక్షలు విధించి, అక్రమ కేసులు పెడుతుందని అన్నారు. మామిడి, టమోటా రైతులను ఆదుకోవడాని కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆరోపణలు చేశారు. కూటమి పాలనలో మామిడి, టమోటా రైతుల దుస్థితి దారుణంగా ఉందని, ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తోతపూరి మామిడి రకం రోడ్లపక్కన పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ 2.0 లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తారని వివరించారు. కూటమి ప్రభుత్వంలో వైసిపి నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులు పెడుతున్నారని, అయిన ఎంతో ఓపికతో పార్టీ కోసం పని చేసే ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇదే సహనం, ఓపికతో పార్టీ బలోపేతం చేయడానికి, పార్టీ వెన్నంటి నడపాలని కోరారు. అలాగే షామీమ్ అస్లాం డాక్టర్ రేట్ ఇచ్చిన సందర్భంగా మండలవైసీపీ నాయకులు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సమావేశంలో కెలవాతి శ్రీనాద్ రెడ్డి, షమీమ్ అస్లాం, వైసీపీ మండల కేశవరెడ్డి, స్టేట్ వైసీపీ జనరల్ సెక్రటరీ గెవన్న,సిహెచ్. రామచంద్రారెడ్డి, కుసుమ కుమారి, వైసీపీ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, అక్కులరెడ్డి జయరామిరెడ్డి,కృష్ణారెడ్డి, నియోజకవర్గ వైసీపీ బిసి అధ్యక్షులు దొడ్డిపల్లె ఆనంద, సుబ్బారెడ్డి,రాధారెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటరమణారెడ్డి,డాక్టర్ ప్రకాష్,దర్శన్ గౌడ్,వైసీపీ మండల బిసి కన్వీనర్ రెడ్డి వీరే గౌడ్, మైనారిటీ అధ్యక్షులు సర్దార్ బాషా ,యూత్ కన్వీనర్ బాలాజీ, రమణా రెడ్డి, బుడ్డారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, తిప్పరాజు,ఎంపిటీసీ మస్తాన్,జీకే చంద్ర,జెసిబి రమణ, అరికల రమణారెడ్డి, నారాయణ బాలప్ప,అమూల్ డైరీ విజయ్, విజయ్ రాజు, నాగప్ప,కృష్ణప్ప, వైసీపీ నాయుకులు బాస్కర్,కేసీ పల్లె ఈశ్వర్ రెడ్డి,కొమ్ము నారాయణ స్వామి, వైసీపీ ఎస్సి సెల్ శివ, మాలమహానాడు మాజీ అధ్యక్షులు అంబరీష్,గొల్ల పల్లె నాగరాజ, రాజన్న, షమి, శేషు, నరసింహులు, హరి ప్రసాద్, కేశవ, నాయుడు,పాలు డైరీ విజయ్,మండలవైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జీఓ నెంబర్ 36 అమలుకై మునిసిపల్ కార్మికుల భారీ ర్యాలీ

**యుటిఎఫ్, ప్రజానాట్యమండలి విభాగాల సంపూర్ణ మద్దతు**




బి.కొత్తకోట జూలై 17 మనం న్యూస్:రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె ఐదవ రోజుకు చేరుకున్న సందర్భంగా బి.కొత్తకోటలో నగర పంచాయతీ కార్యాలయం ముందు సమ్మె కొనసాగింపు జరిగింది.దిగువ బస్టాండ్ నుండి జ్యోతి బస్టాండ్ సర్కిల్ మీదుగా బైపాస్ రోడ్ నుండి తిరిగి పంచాయతీ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు.ఈ సమ్మెకు ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రామాంజులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు 36 ఇచ్చి 17 నెలల పాటైన అమలు చేయడంలో నిర్లక్ష్యం తగదని ప్రభుత్వాన్ని కోరారు.నిత్యం విషవాయువులతో సహవాసం చేస్తూ అనేక వ్యాధులు బారిన పడుతూ తమ పిల్లలను చదివించలేక అద్దెలు కట్టుకోలేక పెరిగిన ధరలతో సరైన తిండి తినలేక పోషకాహార లోపం తో బాధపడుతూ అనేక వ్యాధిగ్రస్తులై ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధతో ఇప్పటికైనా పని గంటలు పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని పనిభారం తగ్గించాలని,గత సమ్మె కాలపు అమలు చేయాలని,ఆప్కాస్ లో కొనసాగిస్తూ కనీస వేతనం 26,000 ఇచ్చేంతవరకు సమ్మె ఆగదని పేర్కొన్నారు.మున్సిపల్ కార్మికుల సమ్మెకు తమ వంతు సహకారాన్ని ఇస్తామని సమగ్ర శిక్ష ఉద్యోగులు నరసింహులు,రమణ,శ్రీనివాసు లు తెలిపారు.యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నీలేష్,గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.సురేంద్రబాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు వేతనం తీసుకునేటప్పుడు గౌరవ వేతనం కలవారని,సంక్షేమ పథకాలు పొందేటప్పుడు ప్రభుత్వ ఉద్యోగులమని చెప్పడం ప్రభుత్వం యొక్క ద్వంద్వ వైఖరి అర్థమవుతుందని వెంటనే షరతులు లేని సంక్షేమ పథకాలు ఇచ్చి మున్సిపల్ కార్మికులను ఆదుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి శివశంకర్,మండల కార్యదర్శి కోశాధికారి వెంకటేష్,వెంకటరమణ,గోపాల్,శివ,రామాంజులమ్మ,భారతవ ్మ,అంజమ్మ,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


## మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జనసేన పార్టీ నేత జంగాల శివరాం..

**బలజ కమ్యూనిటీలో శివరాంకు బలమైన గుర్తింపు..**

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్..**

**జనసేన పార్టీ రాష్ట్ర నేత గంగారపు రాందాస్ చౌదరికు**

**ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన శివరాం..**



మదనపల్లె, జూలై 17,మనం న్యూస్: ఆసియా ఖండంలోనే అతిపెద్ద మార్కెట్ అయిన మదనపల్లి చైర్మన్ గా జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం నియమితులయ్యారు. ఈ మేరకు జంగాల శివరాం ను మదనపల్లి మార్కెట్ చైర్మన్ గా నియమిస్తూ మంత్రి అచ్చం నాయుడు, మార్కెట్ కమిటీ రాష్ట్ర కమిషనర్ నుండి ఉత్తర్వులు అందాయి. జంగాల శివరాం మదనపల్లి నియోజకవర్గంలో బలమైన బలిజ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఈయన గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ, జనసేనలో ముఖ్య నాయకుడిగా కొనసాగారు. బలిజ సామాజిక వర్గంకు చెందిన ముఖ్య నాయకులు, మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ,ఎమ్మెల్సీలతో మంచి పరిచయాలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రముఖ హీరో కొణిదల చిరంజీవి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మదనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య నాయకులు గంగారపు రాందాస్ చౌదరితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ కారణంగా కూటమి ప్రభుత్వం జంగాల శివరాం సేవలను గుర్తిస్తూ మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి శివరాం కృతజ్ఞతలు తెలిపారు.



## అమ్మవారి సేవలో
## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, ప్రీతం స్వామీజీ

తిరుచానూరు, జూలై 17 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, టిటిడి ఎక్స్ అఫీషియో సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి, బీహార్ కు చెందిన ప్రీతం స్వామీజీ గురువారం దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ ఏవీఎస్వో రాధా కృష్ణమూర్తి, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అమ్మవారి సేవలో మాజీ మంత్రి ఆర్కే రోజా



తిరుచానూరు, జూలై 17 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని మాజీ మంత్రి ఆర్కే రోజా గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శ్రీనివాసా..సిపిఎస్ రద్దు చేయవయ్యా.!

### సి పి ఎస్ రద్దు కోసం శ్రీనివాసునికి ప్రత్యేక పూజలు ఏఐ ఎన్‌పి ఎస్ ఈఎఫ్ దక్షిణ భారత ఇంచార్జ్ మాచన రఘునందన్



చంద్రగిరి జూలై 17 మనం న్యూస్ :భాగస్వామ్య పింఛను పథకం(సి పి ఎస్) రద్దు కావాలన్న తమ అభిమతం నెరవేరాలని కోరుతూ.. శ్రీనివాసునికి కి ప్రత్యేక పూజలు చేసినట్టు ఆల్ ఇండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏ ఐ ఎన్ పి ఎస్ ఈ ఎఫ్) దక్షిణ భారత ఇంచార్జ్ మాచన రఘునందన్ చెప్పారు.గురువారం ఆయన సి పి ఎస్ రద్దు కోసం శ్రీనివాస మంగాపురం ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ. జులై 20 న యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ రద్దు కోసం వారణాసి లో కార్యక్రమం ఉందని చెప్పారు.ఆ కార్యక్రమం విజయవంతం కావాలని శ్రీవివాసున్ని ను ప్రార్థించినట్టు రఘునందన్ చెప్పారు.పాలకులు ఎప్పటికప్పుడు సి పి ఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి పబ్బం గడుపు కుంటున్నారే తప్ప.. పెన్షన్ తో ఉద్యోగుల ఆర్థిక భద్రత అన్న విషయం వారికి పట్టడం లేదని రఘునందన్ అవేదన వ్యక్తం చేశారు.దేశ వ్యాప్తంగా కోటి మంది కి పైగా ఉద్యోగులు న్యూ పెన్షన్ స్కీమ్ వద్దు అని దైవాన్ని దీనంగా అర్థిస్తున్నామని రఘునందన్ వివరించారు.సి పి ఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ పథకం ను పునరుద్దరించేలా.. పాలకులకు బుద్ధి ప్రసాదించాలని కోరుతూ..ఆలయాల్లో పూజలు చేస్తున్నట్టు మాచన రఘునందన్ వివరించారు.రఘునందన్ వెంట రాజేశ్ , దామోదర్ తదితరులు పాల్గొన్నారు

## బిసి బాయ్స్ హాస్టల్ లో ఇద్దరు విద్యార్థులు అదృశ్యం



పోలీసులకు ఫిర్యాదు చేసిన వార్డెన్. చంద్రగిరి జూలై 17 మనం న్యూస్: చంద్రగిరి పాతపేట బస్టాండ్ సమీపంలో గల బిసి బాయ్స్ హాస్టల్ లో ఇద్దరు విద్యార్థులు అదృశ్యమైనట్లు ఆ హాస్టల్ వార్డెన్ వనజ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. బుధవారం రాత్రి తొమ్మిదిన్నర గంటల వరకు హాస్టల్లో ఉండి వెళ్లిన వార్డెన్ వనజ గురువారం ఉదయం హాస్టల్ కి వచ్చి పాలు పంపిణీ చేస్తున్న సమయంలో 9వ తరగతి చదువుతున్న పీలేరుకి చెందిన ఇ. గోపీచంద్ (14) తిరుపతికి చెందిన బి. శ్యాం నాగరాజ (15)హాస్టల్ గోడ దూకి పరారైనట్లు వార్డెన్ వనజ తెలుసుకొన్నారు. వెంటనే తమ తల్లిదండ్రులకు తెలియచేయగా విద్యార్థులు వారి ఇళ్లకు వెళ్లలేదని తెలపడంతో వార్డెన్ వనజ పోలీస్ స్టేషన్ చేరుకొని విద్యార్థుల అదృశ్యంపై ఫిర్యాదు చేసింది ఎస్ఐ అనిత కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## ముగిసిన బి ఎల్ ఓ ల శిక్షణ తరగతులు



పూతలపట్టు జూలై 17( మనం న్యూస్): పూతలపట్టు నియోజకవర్గ స్థాయిలో జరిగిన బి ఎల్ ఓ ల శిక్షణా తరగతులు గురువారంతో ముగిసాయి. ఐదు రోజులు పాటు పూతలపట్టు. ఐరాల. తవణం పల్లె. యాదమరి. బంగారు పాల్యం. సంబంధించి బి ఎల్ ఓ లకు ఢిల్లీలో ఇచ్చిన పొందిన చంద్రబాబు. ఏ ఎస్ ఓ వరదరాజులు బి ఎల్ ఓలకి ఓటరు నమోదుపై తరగతులు నిర్వహించారు. బిఎల్ ఓ లకు శిక్షణ ఇచ్చిన చంద్రబాబు. వరదరాజులులను ఎలక్షన్ డిటి మహేశ్వరి ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం..



ఎస్ ఆర్ పురం జులై 17మనం న్యూస్: మండల పరిధిలోని చొక్కామడుగు గ్రామం వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు గాలి మురళి రెడ్డి కుమారుడు సాఫ్ట్వేర్ గాలి అశ్విన్ కుమార్ రెడ్డి రొండవ వర్ధంతి సందర్బంగా కర్వేటినగరం అనాధ ఆశ్రమం లోని గురువారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.వృద్ధులకు పండుళ్ళు, స్వీట్,పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లోని ముక్కర వారి పల్లి సర్పంచ్ గుణవతి లోకనాథ నాయుడు, మురళి రెడ్డి, గణేష్,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు..



## మేడికుర్తి లో సుపరిపాలనలో తొలి అడుగు.

కలికిరి జూలై 17 మనం న్యూస్ :కలికిరి మండలం మేడికుర్తి లో టీడీపీ శ్రేణులు గురువారం సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరించారు ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వాసునూరి చంద్రశేఖర్, యూనిట్ ఇంచార్జి సూర్య ప్రకాష్ రెడ్డి,రాజంపేట పార్లమెంట్ కురబ సంఘం మరియు కన్వీనర్ జనార్ధన్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు పూర్ణ చంద్ర, హరి స్వామి , బూత్ ఇంచార్జి గౌస్, ట్రాక్టర్ గంగరాజు,తాళ్ళపాక వేణు ,సైపుల్లా, అంజాద్, అర్షద్,సుంకర శ్రీనివాసులు, గొల్ల పల్లె శ్రీనివాసులు,జయచంద్రా రెడ్డి శ్రీధర్ , మదన, బోర్ వెల్ శ్రీరాం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రేష్ట విద్యకు ఫీజు రియంబర్స్మెంట్ కల్పించాలి

### అరుంధతి ఫౌండేషన్ ఫర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వెంకటేష్



తిరుపతి జూలై 18 మనం న్యూస్ : భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన శ్రేష్ట పథకాన్ని ఆంధ్ర రాష్ట్రంలో అమలు కావడం లేదని పేదల కోసం ప్రవేశపెట్టిన ఈ శ్రేష్ట విద్యకు ఫీజు రియంబర్స్మెంట్ వెసులుబాటు కల్పించాలని అరుంధతి ఫౌండేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ వెంకటేష్ పేద విద్యార్థుల తరఫున ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో గురువారం పేద విద్యార్థులతో కలిసి ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించడం ద్వారా వారి సామాజిక ఆర్థిక విద్యాభివృద్ధికి దోహదపడుతుందనే లక్ష్యంతో మన దేశ ప్రధాని శ్రేష్ట విద్యను ప్రవేశపెట్టారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యాయం సాధికార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2022వ సంవత్సరంలో ప్రారంభించిన శ్రేష్ట విద్యకు సంవత్సరానికి ?250 లోపు ఆదాయంకలిగిన షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుందని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా నిర్వహించే శ్రేష్ట ప్రవేశ పరీక్షలో 9వ తరగతి కి 1500 సీట్లు


## మారెమ్మ గుడి పూజారి గుండె పోటుతో మృతి



కురబలకోట, జూలై 17, మనం న్యూస్ : మండలంలోని అంగళ్ళు గ్రామం మొలకవారిపల్లి మారెమ్మ గుడి పూజారి గంగులప్ప గురువారం ఉదయం గుండెపోటుతో మరణించారు. ఇంటి వద్ద ఉండగా గుండెపోటు వచ్చి ఆకస్మికంగా మృతి చెందారు. ఇతను మృతి పట్ల గ్రామస్తులు, గుడి నిర్వాహకులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు

## 19 నుంచి మారుతిలో అభినయ ఆర్ట్స్ రజతో వేడుకలు

### కళాకారులకు కళాపోషకులకు కళాభిమానులకు ప్రేక్షక దేవుళ్లకు బి.యన్.రెడ్డి స్వాగతం



తిరుపతి జూలై 17 మనం న్యూస్ : ఈనెల 19వ తేదీ నుంచి 27వ తేదీ వరకు తిరుపతి మహతి కళాక్షేత్రంలో తొమ్మిది రోజులు పాటు ఉదయం 9. 30 నుంచి రాత్రి 9 గంటల వరకు అభినయ ఆర్ట్స్ తిరుపతి వారి రథోత్సవ వేడుకలు భాగంగా హనుమాన్ అవార్డ్స్ 25వ జాతీయ స్థాయి పౌరాణిక సాంఘిక కూచిపూడి భరతనాట్యం మరియు జానపద బృందం నృత్య పోటీలు నిర్వహిస్తున్నామని కళాకారులకు కళాపోషకులకు అలా అభిమానులకు ప్రేక్షక దేవుళ్లకు అభినయ ఆర్ట్స్ కార్యదర్శి బి.ఎన్.రెడ్డి స్వాగతం తెలుపుతున్నామన్నారు . గురువారం స్థానిక ప్రెస్టంలో విలేకరి సమావేశం ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి సౌజన్యంతో మరియు కరుణా కాలంలో కూడా దాతల సహకారంతో అభినయ ఆర్ట్స్ ను ఆదరిస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మొదటి రోజున కర్నూలు కళాకారులచే శ్రీ వెంకటేశ్వర మహత్యం,2. ఖమ్మం జిల్లా మదిర వారి “యయాతి. 3. విజయవాడ వారి “శ్రీఖడ్గ తిక్కన” 4. నల్గొండ జిల్లా మిర్యాలగూడ వారి “బ్రహ్మరథం” 5. కర్నూలు వారి “జగదేక సుందరి సామ”6. విజయనగరం వారి “ఆదికవి నన్నయభట్టు”7. ఖమ్మం వారి “విష్ణువర్ధనుడు”8. తిరుపతి వారి “బాలనాగమ్మ” ప్రత్యేక ప్రదర్శన సాంఘిక నాటికల వివరములు1. హైదరాబాదు వారి “స్వేచ్ఛ” 2. గుంటూరు జిల్లా కొలకలూరి వారి “జనరల్ బోగీలు”3. కరీంనగర్ వారి “స్వప్నం రాల్చిన అమృతం”4. హైదరాబాదు వారి “రాత”5. విశాఖపట్నం వారి “దేవరాగం”6. విజయవాడ వారి “మహా ప్రస్థానం”7. హైదరాబాదు వారి “అమ్మ చెక్కిన బొమ్మ”8. గుంటూరి జిల్లా తోడేపల్లి వారి “విడాకులు కావాలి”9. ఏలూరు వారి “సారీ రాంగ్ నెంబర్” 10. 3 8 “” . 11. కాకినాడవారి “ఆచమనం”ఈ పద్యనాటకాలు, సాంఘిక నాటికలే కాక 260 కూచిపూడి భరతనాట్యం మరియు జానపద బృంద నృత్య ప్రదర్శనలు 9రోజులపాటు జరుగునని,కావున ప్రేక్షకులు, పత్రిక, మీడియా వారు మహతి కళాక్షేత్రంకు విచ్చేసి ఈ కళా రజిత ఉత్సవాలను తిలకించి జయప్రదం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో అభినయ ఆర్ట్స్ కార్యదర్శి బి.ఎన్.రెడ్డి మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత విశ్వనాథరెడ్డి మరియు దాతలు పాల్గొన్నారు.

## “ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం పంపిణీ చేసిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్..”

బంగారుపాళ్యం జూలై 17 మనం న్యూస్ :ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరైన నష్టపరిహారాన్ని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు పంపిణీ చేసింది. గురువారం సాయంత్రం చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలో గల ఎమ్మెల్యే కార్యాలయంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ గారి చేతుల మీదుగా యాదమరి, బంగారుపాళ్యం మండలాలకు చెందిన పలువురు రైతులకు నష్ట పరిహారాన్ని చెల్లించారు. ఇందులో మాదిరెడ్డిపల్లెకు చెందిన ఎం. బాల భాస్కర్ అరటి పంట నష్టానికి గానూ రూ.7,000, మాదిరెడ్డిపల్లెకు చెందిన రామిరెడ్డి అరటి పంట నష్టంకు గానూ రూ. 6,500, మాదిరెడ్డిపల్లెకు చెందిన పి. రాజేశ్వరి అరటి పంట నష్టంకు గానూ రూ. 8,000, మాదిరెడ్డిపల్లెకు ఎం. రాజారెడ్డి అరటి, మామిడి పంట నష్టంకు గానూ రూ.6,000, బంగారుపాళ్యం మండలం, కొరివారిపల్లెకు చెందిన కె.వరదరాజు అరటి, మామిడి పంట నష్టంకు గానూ రూ.3,000, వెలుతురు చెనుకు చెందిన ఏ. చిన్నబ్బ వరి పంట నష్టంకు గానూ రూ.6,000, టెకుమంద గ్రామానికి చెందిన బి. కోమల వరిపంట నష్టంకు గానూ రూ.4,000, టేకుంద గ్రామానికి చెందిన కుమార్ రాజ్ వరి పంట నష్టంకు గానూ రూ. 5,000, టేకుమంద గ్రామానికి చెందిన బాలజీ వరి పంట నష్టంకు గానూ రూ.7,000, ఎం. బోయపల్లి గ్రామానికి చెందిన రాజారెడ్డికి మామిడి పంట నష్టానికి గానూ రూ.14,000, మొత్తంగా 11 మంది రైతులకు రూ.66,500 విలువైన నగదు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాదమరి, బంగారుపాళ్యం మండలాల రైతులు ఎమ్మెల్యే మురళీమోహన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ... రైతులు పంట నష్టపోవడం ఎంత బాధాకరమో ప్రభుత్వం తెలుసుకుని వెంటనే స్పందించిందన్నారు. నష్టపరిహారం ద్వారా బాధిత రైతులకు కొంత ఆదరణ లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. రైతుల సంక్షేమంకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారం అందజేయడం రైతుల ధైర్యాన్ని పెంచిందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి మరియు మండల నాయకులు, అటవీ శాఖ అధికారులు పాల్గోన్నారు.




## “రాయచోటి సబ్ జైలు విజిట్

రాయచోటి జులై 17 మనం న్యూస్: గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ డాక్టర్ సి.యామిని అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేయడం జరిగినది రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు జైలు లోపల ఖైదీల హక్కులు ఉచిత న్యాయ సహాయము లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు అనంతరం జైలు పరిసరాలను రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది ఏవైనా సమస్యలుంటే రాయచోటి మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు ఈ కార్యక్రమములో రాయచోటి సబ్ జైలు సూపర్డెంట్ ప్యానల్ న్యాయవాది మరియు ఖైదీలు పాల్గొన్నారు

## చెరువును తలపిస్తున్న మేకలచిన్నేపల్లి అంగన్వాడి ముందు భాగం




చౌడేపల్లి జూలై17 మనం న్యూస్: పట్టించుకోని అధికారులు అవస్థల్లో విద్యార్థులు ప్రజలు కొద్దిపాటి జల్లులు పడితేనే ఆ పాఠశాల ముందు చెరువును తలపిస్తుంది విద్యార్థులు ప్రజలు అవస్థలు పడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి చౌడేపల్లి మండలం శెట్టిపేట పంచాయతీ మేకలచిన్నేపల్లిలో గల ప్రాథమిక పాఠశాల ముందు కొద్దిపాటి వర్షం పడితేనే చెరువును తలపిస్తోంది ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల తో పాటు పెద్ద ఉప్పరపల్లి వెళ్లే మార్గంలో ఈ దుస్థితి నెలకొని ఉంది దీంతో విద్యార్థులు గ్రామస్తులు ఆ మార్గం గుండా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు పాఠశాలలోకి వెళ్లాలంటేనే విద్యార్థులు భయభ్రాంతులకు లోనవుతున్నారు అధికారులకు తెలిసినప్పటికీ పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలోని నీటిని కాలువల ద్వారా వెలుపలకి పంపేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వాహనదారులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు

## గడ్డివాము కూలి ఇద్దరు మృతి

రామసముద్రం,జులై 17 మనం న్యూస్: రామసముద్రం మండలంలోని నారిగానిపల్లి సమీపంలో గల ఆల్చేపల్లి చెక్ పోస్టు వద్ద గడ్డివాము కూలి మీద పడి ఇద్దరు మృతి చెందారు. స్థానికుల వివరాల మేరకు నారిగానిపల్లి కి చెందిన శ్రీరాముల రెడ్డి, చిన్నయ్య గారి పల్లికి చెందిన శంకర్ రెడ్డి , మామిడి తోపు దగ్గరకు వెళ్లి ఇంటికి వస్తున్న సమయంలో వర్షం రావడం తో గడ్డివాము కిందకి వెళ్లడంతో గడ్డివాము కుప్పకూలి మీదపడి ఊపిరి ఆడక ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు.

## కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, ఎంఎస్ఎస్ఈ పార్కులు, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజనపై 5 సూచనలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గారు..

స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## చిత్తూరు అరుణాచల జూనియర్ కాలేజీ లో లీడర్‌షిప్ శిక్షణా శిబిరం విజయవంతంగా ముగింపు

చిత్తూరు, 18 జూలై 2025:ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన లీడర్‌షిప్ శిక్షణా కార్యక్రమం ఈ రోజు అరుణాచల జూనియర్ కాలేజీ, చిత్తూరు లో ఘనంగా ముగిసింది. పాఠశాల నిర్వహణలో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ శిక్షణా శిబిరం నిర్వహించబడింది.ఈ ముగింపు కార్యక్రమానికి సహాయ ప్రాజెక్టు సమన్వయకర్త శ్రీ వెంకటరమణ గారు ముఖ్య అతిథిగా హాజరై, ఉపాధ్యాయుల లోపలి నాయకత్వాన్ని వెలికితీసేందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు అయిన శ్రీ రాజేంద్ర గారు, శ్రీ గణపతి గారు, మరియు శ్రీమతి గిరిజ గారు ఎ యమ్ వో సుభాషిణి హాజరై ఉపాధ్యాయులను అభినందించారు. శిక్షణా శిబిరంలో ఉపాధ్యాయుల చురుకైన భాగస్వామ్యం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ శిక్షణలో పాఠశాల నాయకత్వం, బృందం నిర్వహణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, తరగతి నిర్వహణ, సమగ్ర విద్య వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఉపాధ్యాయులు శిక్షణ పద్ధతులకు మంచి స్పందన ఇచ్చారు.చివరగా, పాల్గొన్న 262 మంది ఉపాధ్యాయులకు అటెండెన్సు సర్టిఫికేట్ అందజేయబడినవి. కార్యటక్రమం అరుణాచల జూనియర్ కాలేజీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముగిసింద

## మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సన్మానించిన.. జిల్లా నాయకులు శ్రీధర్ యాదవ్..



ఎస్ ఆర్ పురం జులై 17మనం న్యూస్...గంగాధర నెల్లూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్గా నియమితులైన కృష్ణమనాయుడు ను జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ గురువారం ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ పార్టీకి ఎనలేని సేవలు అందించి నేడు మార్కెటింగ్ కమిటీ చైర్మన్గా నియమితులైన కృష్ణమ నాయుడును గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాబు నాయుడు, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..